# రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

## ప్రత్యేక అధికారి పాలన పొడిగింపు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి పాలన మరో ఆరు నెలలు పొడిగించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యేక అధికారిగా కలెక్టర్ కీర్తి చేకూరి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 6వ తేదీతో గడువు ముగియడంతో నవంబరు 5 వరకు గడువు పొడిగించారు. వాస్తవానికి నగర పాలక సంస్థకు గత ఏడేళ్లుగా పాలకవర్గం లేకుండా పోయింది.

## ఏఐవైఎఫ్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 5 వరకు కోటప్పకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజన విద్య-సాంస్కృతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు సంబంధించిన ప్రచార కరపత్రాలను సీపీఐ సహాయ కార్యదర్శి రాంబాబు, నగర కార్యదర్శి కొండలరావు తదితరులతో కలిసి విడుదల చేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

| | | |
|---|---|---|
| ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | ధవళేశ్వరం: 91212 29057 | కడియం: 91212 29062 |
| | బొమ్మూరు: 91549 78039 | మోరంపూడి: 94935 92696 |
| | రాజానగరం: 98492 36167 | కోరుకొండ: 80085 74213 |

### వ్యర్థాలు తొలగించారు..

స్పందనకు వందనం

మోరంపూడి, న్యూస్‌టుడే: పాత మోరంపూడి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలుగా పడేస్తున్నారు. ఈ సమస్యపై ‘ఈనాడు’లో ఈనెల 7న చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి జేసీబీ ట్రాక్టర్లతో చెత్తను తొలగించారు.

### చెత్తతో ఇక్కట్లు

సమస్య: హుకుంపేట జాతీయ రహదారి సమీపంలో చెత్త నిల్వలు ఎక్కువగా ఉంటున్నాయి. దుర్వాసనతో ఇబ్బందిగా ఉంటుంది.

- శ్రీధర్, స్థానికుడు

సమాధానం: చెత్త తీయమని సిబ్బందిని ఆదేశిస్తాం. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తాం.

- శ్రీదేవి, గ్రామకార్యదర్శి, హుకుంపేట

- న్యూస్‌టుడే, బొమ్మూరు

## బాగా చదివేలా.. ఉత్తీర్ణత సాధించేలా..

• పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

దివాన్‌చెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. వివిధ కారణాలతో పలువురు పరీక్ష తప్పారు. వాళ్లకు సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈసారి వారంతా ఉత్తీర్ణత పొందడంతో పాటు మంచి మార్కులు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈనెల 5 ప్రారంభం కాగా 24వ తేదీ వరకు వీటిని నిర్వహిస్తారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

### అంశాల వారీగా బోధన..

రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం నియోజకవర్గాల్లో సుమారు 25 శాతం ఉత్తీర్ణత సాధించలేకపోయారు. వీరికి 25 నుంచి జూన్ 6 వరకు సప్లిమెంటరీ జరుగుతాయి. దీనికోసం రోజూ ఉదయం 7.45 నుంచి 11.50 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సాధారణంగా పరీక్ష తప్పిన వారు ఆత్మన్యూనతకు లోనవుతారు. వీరిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, సబ్జెక్టుల వారీగా సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులు ఎందులో వెనుకబడి ఉన్నారో పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలో మెలకువలు నేర్పిస్తున్నారు.. క్లిష్టమైన అంశాలను పాయింట్ల వారీగా విడమరిచి బోధిస్తున్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి..

అనుత్తీర్ణులైన పిల్లలంతా ఈసారి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధతో తరగతులు నిర్వహిస్తున్నాం. వారంతా రోజూ వచ్చేలా, సద్వినియోగం చేసుకునేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. భయంతో, ఆందోళనతో వెనకడుగు వేసేవారికి ధైర్యం చెబుతున్నాం. అన్నిచోట్లా బాగా జరిగేలా పర్యవేక్షిస్తున్నాం.

- రామన్నదొర, జ్యోతిప్రసాద్, ఎంఈవోలు, రాజానగరం

## పుష్కరాలు.. అభివృద్ధికి ప్రతిపాదనలు

రాజానగరం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాజానగరం నియోజకవర్గంలో ప్రధాన రహదారుల విస్తరణ, పునరుద్ధరణకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ర.భ.శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను కోరారు. 35 రహదారులకు రూ.277.75 కోట్లతో ప్రతిపాదనలతో కూడిన వినతిని బుధవారం విజయవాడలో ఇచ్చినట్లు బత్తుల తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. వినతిపత్రంలో ముఖ్య అంశాలు..

### ప్రధానంగా ఈ రహదారులు..

● రూ.81.98 కోట్లతో చేపట్టిన కాపవరం-ముగ్గళ్ల, చినకొండేపూడి-చీపురుపల్లి, రాజానగరం- గాదరాడ రహదారుల పనులు మందకొడిగా సాగుతున్నాయి. ● పెండింగ్‌లో ఉన్న రూ.8.90 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేసి, యుద్ధ ప్రాతిపదికన ఆయా రహదారులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. ● చరిత్రాత్మక కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని 11 మీటర్ల మేర విస్తరించి, రూ.3.60 కోట్లతో సీసీ రహదారి నిర్మించాలి. బ్రహ్మోత్సవాలు, రథోత్సవం సమయంలో భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి. ● 3.75 మీటర్ల వెడల్పుతో అధ్వానంగా ఉన్న శ్రీరాంపురం- రాజమహేంద్రవరం పోలీస్ క్వార్టర్స్ రోడ్డు విస్తరణకు రూ.6.50 కోట్లు మంజూరు చేయాలి.

ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బత్తుల

### రూ.53.53 కోట్ల మంజూరుకు వినతి

పుష్కరాల నేపథ్యంలో రూ.53.53 కోట్ల మంజూరుకు వీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల్లో గోదావరి తీరం 23.5 కి.మీ మేర విస్తరించి ఉందన్నారు. ఘాట్‌లకు లక్షలమంది తరలివస్తారన్నారు. రాజమహేంద్రవరం, సీతానగరం ఘాట్‌లను అనుసంధానించే అత్యంత కీలకమైన 24 రహదారులను గుర్తించి, వాటి జాబితాను అధికారులకు సమర్పించానన్నారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారని, నిధుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. జనసేన నాయకుడు అడపా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అలరించిన ‘సాహితీ వైజయంతి’ రూపకం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీత్యాగరాజ నారాయణదాస సేవాసమితి 75వ వార్షికోత్సవం వైభవంగా జరుగుతోంది. బుధవారం సాయంత్రం గోదావరిగట్టున ఉన్న సమితి హాలులో ‘సాహితీ వైజయంతి’ సాహిత్య రూపకం ప్రదర్శన జరిగింది. ప్రముఖ వైద్యుడు డాక్టర్ టి.వి.నారాయణరావు ఇంద్రుడి పాత్రలో ప్రత్యేకంగా కనిపించారు. బృహస్పతిగా ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణ, వాల్మీకి మహర్షిగా ధూళిపాళ మహాదేవమణి, కాళిదాసుగా శతావధాని తాతా సందీప్‌శర్మ, నన్నయ భట్టారకుడిగా రాంభట్ల పార్వతీశ్వరశర్మ, పోతనగా కోట వెంకట లక్ష్మీనరసింహం సాహిత్య రూపకంతో ఆకట్టుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

## రూ.9వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఈపీఎఫ్ పింఛనుదారులకు కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ధవళేశ్వరంలోని సీఐటీయూ కార్యాలయంలో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కె.సత్తిరాజు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల నెలవారీ మందుల ఖర్చులకు కనీసం రూ.3వేలు ఖర్చు అవుతున్నాయన్నారు. చాలీచాలని పింఛనుతో బతకడం కష్టంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా, ర్యాలీలు చేసినా ప్రయోజనం లేదన్నారు. కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని, రైలు ప్రయాణంలో రాయితీ ఇవ్వాలని, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. జూన్ 30న నెల్లూరులో జరిగే రాష్ట్ర మహాసభకు అందరూ హాజరు కావాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి, పూర్ణిమరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోనే మెరుగైన బోధన

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ‘బడి పిలుస్తోంది’ కార్యక్రమం నగరంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని డీఎస్ఈవో వాసుదేవరావు అన్నారు. స్థానిక 44వ వార్డులో మల్లికార్జుననగర్ జైల్‌వార్డర్‌లైన్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వార్డు ఇన్‌ఛార్జులు, వార్డు పెద్దలతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన బోధన ఉంటుందన్నారు. బుధవారం జైలువార్డర్ లైన్ ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు చేరారన్నారు. చున్నీలాల్‌జాజూ ఉన్నత పాఠశాలలో 6, ప్రాథమిక పాఠశాలలో 6గురు చొప్పున విద్యార్థులు చేరారని హెచ్ఎం చంద కన్నస్వామి తెలిపారు. ఎంఈవోలు సుబ్రహ్మణ్యం, రమారజని, వార్డు ఇన్‌ఛార్జి జవ్వాది విజయలక్ష్మి, పి.వీరభద్రం, జయంతిశాస్త్రి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో 8 మందికి కారుణ్య నియామకాలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో కారుణ్య నియామకాల్లో భాగంగా ఎనిమిది మందికి బస్సు కండక్టర్లుగా ఉద్యోగాలు కల్పించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయా ఆర్టీసీ డిపోల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగులకు సంబంధించి వారి కుటుంబాల్లో అర్హులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో గత నెల 4న కారుణ్య నియామకాల కల్పన కమిటీ ద్వారా ఉమ్మడి జిల్లాలో ఎనిమిది మందిని ఎంపిక చేశారు. వీరిలో ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళా అభ్యర్థులు ఉన్నారు. వీరికి కండక్టర్లుగా బుధవారం ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.

మాట్లాడుతున్న వీసీ ఆచార్య మునిరత్నం నాయుడు

## తెలుగు భాషను గౌరవించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు భాషను గౌరవించడం పిల్లలకు చిన్నతనం నుంచి నేర్పించాలని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మునిరత్నం నాయుడు సూచించారు. నటరాజ నృత్య కళాపీఠంలో బుధవారం తెలుగు భాష - చిత్రలేఖనం వేసవి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభ సభకు హాజరైన ఆయన మాట్లాడారు. నాట్యకళ ద్వారా ఖ్యాతిగాంచిన సప్పా దుర్గాప్రసాద్ తెలుగు భాషపై మక్కువతో పిల్లలకు వేసవి శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. నిర్వాహకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో చదువుకునే పిల్లలకు వేసవి సెలవుల్లో వేమన పద్యాలు, శ్లోకాలు నేర్పించి భాషపై వారికి అభిమానం కలిగించడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. జక్కంపూడి విజయలక్ష్మి, పంతం కొండలరావు, ఆకుల శ్రీనివాస్, టి.కె.విశ్వేశ్వరరెడ్డి, పి.వి.బి.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభ

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలానికి చెందిన విద్యార్థులు ఏపీఆర్జేసీ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. పి.అనూష 8, ఎస్.శ్రీవర్షిణి 11, పి.నిహాంత్ 12 ర్యాంకులతో రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. పి.శ్రీనివాస్ 30, ఎన్.భువన 31, కె.దివ్య 32, జి.ప్రియ 36, పి.రిషి అభిరాం 65, కె.అభిషేక్ 116 ర్యాంకులు సాధించారు.

## ఇటికాయలపల్లిలో తాగునీటి ఇబ్బందులు

గోకవరం, న్యూస్‌టుడే: రోడ్డు నిర్మాణ పనులలో పైపు లైన్ దెబ్బతినడంతో ఇటికాయలపల్లిలో పక్షం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. కోరుకొండ మండలం రాఘవపురం నుంచి ఇటికాయలపల్లి మీదుగా తంటికొండకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు చేస్తున్న క్రమంలో ఇటికాయలపల్లి గ్రామంలో తాగునీటి పైపు లైన్ దెబ్బతింది. అధికారులు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కావలెను
Thompson's
NNT E.M SCHOOL కొరకు
☛ ఆఫీస్ బోయ్
☛ వాచ్‌మెన్
99480 37638

## దూరి వెళ్తేనే.. దారి

కడియం తామెళ్లవారి వీధిలోని ఓ బ్యాంకు ఏటీఎంలో సమస్యలు వేధిస్తున్నాయి. ప్రవేశానికి తలుపు తెరవాలంటే పడిపోయేటట్లు ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో లోపలకు వెళ్లాలంటే అవస్థలు తప్పట్లేదు. ఏటీఎం కేంద్రంలో సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు సుముఖత చూపకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యని వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కడియం

## నిబంధనలకు విరుద్ధంగా..

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లారీల రాకపోకలు సామాన్యులకు సవాలుగా మారుతున్నాయి. బొమ్మూరు, బాలాజీపేట రోడ్డులో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు లోడు లారీలు ప్రయాణిస్తూనే ఉన్నాయి. ఐఎల్‌టీడీ వంతెనపై నుంచి బొమ్మూరు మీదుగా వేమగిరి వెళ్తున్నాయి. వాహనాలపై బరకాలు వేయకపోవడంతో వెనుక వచ్చే చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు ధ్వంసం అవుతున్నాయని, హారన్ మోత అధికంగా ఉందని వ్యాపారులు, స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బొమ్మూరు

## మత్తు.. జీవితాలు చిత్తు..

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ యువతను హెచ్చరించారు. తూర్పుగోనగూడెంలో బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించడంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పోస్టింగులు పెడితే శిక్ష తప్పదన్నారు. శిరస్త్రాణం లేకుండా ద్విచక్రవాహనాలు నడపవద్దన్నారు. ఇద్దరికి మించి ఎక్కువమంది ప్రయాణించకూడదన్నారు. చరవాణిలో మాట్లాడుతూ బండి నడపకూడదన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సాంకేతిక అంశాలపై నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు.

- న్యూస్‌టుడే, రాజానగరం

## కార్యశాల.. సృజన శీల

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రి ఇంజినీరింగ్ కళాశాల (రైట్)లో బుధవారం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక మొబైల్ ఇన్నోవేషన్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. రోబోటిక్స్, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, త్రీ డీ ప్రింటింగ్, డిజిటల్ డిజైన్, కోడింగ్, ఎలక్ట్రానిక్ ప్రాజెక్టుల గురించి వివరించారు. విద్యార్థులు స్వయంగా పరికరాలను ఉపయోగిస్తూ నూతన ఆవిష్కరణలపై ఆసక్తి కనబరిచారు. భవిష్యత్తులో ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలు, సృజనాత్మకత ఆలోచనలకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని విద్యార్థులు తెలిపారు. రైట్ కార్యదర్శి ఎ.శ్రీహరి పర్యవేక్షణలో కోశాధికారి పి.రవికిరణ్, ప్రిన్సిపల్ కె.భాస్కరముత్యాలు, వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యశాలకు ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా జి.హరితారాణి వ్యవహరించగా కె.ప్రవీణ పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, రాజానగరం

WANTED
రాజమండ్రి, కంబాలచెరువు వద్దగల శ్రీ గిరిధారి ప్రాజెక్ట్స్ సంస్థనందు పనిచేయుటకు రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయీస్/ రిటైర్డ్ Govt. ఎంప్లాయీస్ కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును.
93917 31715, 95504 46124

WANTED cream stone
క్రీమ్‌స్టోన్ ఐస్‌క్రీం పార్లర్ కొరకు
1. స్టాఫ్ M/F
2. ఆఫీస్ అసిస్టెంట్
3. టాటా ఏస్ డ్రైవర్
Cream Stone
రాజమండ్రి & భీమవరం
సెల్: 97030 98674

## ఆరోగ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన

రాజానగరం: మండలంలోని పరిజల్లిపేట గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి కానవరం సొసైటీ అధ్యక్షుడు నాతిపాం దొరబాబు, మాజీ సర్పంచి నాతిపాం పద్మారావు, జనసేన పార్టీ మండల కన్వీనర్ వేగిశెట్టి రాజు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రామ్‌ప్రసాద్, ఏవో కల్యాణ్ సూర్యకుమార్, ఎస్.సతీష్ పాల్గొన్నారు.

## యుద్ధ సంస్కృతి వీడాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: యుద్ధ సంస్కృతి ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తుందని జనసాహితి రాష్ట్ర అధ్యక్షుడు దివికుమార్ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో ‘యుద్ధాన్ని యుద్ధ సంస్కృతిని ఎందుకు వ్యతిరేకించాలి ?’ అంశంపై సభ జరిగింది. జనసాహితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరాజ్ అధ్యక్షతన జరిగిన సభలో దివికుమార్ మాట్లాడుతూ పూర్వకాలంలో యుద్ధానికి కొన్ని నిబంధనలు ఉండేవని, ఆధునిక యుద్ధాల్లో బాల, మహిళ, వృద్ధులను హతమార్చడం జరుగుతోందన్నారు. వీటిని నిరోధించడానికి జనసాహితి 13వ రాష్ట్ర మహాసభను శ్రీకాకుళంలో సామ్రాజ్యవాద యుద్ధ వ్యతిరేక సాంస్కృతిక ఉద్యమ కృషికి పిలుపునిస్తూ నిర్వహిస్తున్నామన్నారు.

## కారును ఢీకొన్న లారీ

మోరంపూడి, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో బుధవారం కారును లారీ ఢీకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేపల లోడుతో లారీ ఒకటి బొమ్మూరు నుంచి నగరంలోకి వెళ్తోంది. ఏవీ అప్పారావు కూడలి వద్ద ఎస్పీ కార్యాలయానికి సమీపంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు వచ్చి సరిచేశారు.

## నైపుణ్యాలతోనే మెరుగైన ఉద్యోగ అవకాశాలు

అభ్యర్థులకు సూచనలు చేస్తున్న డీఎస్‌డీవో మురళి

మోరంపూడి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మోరంపూడిలోని జాస్తి బుల్లమ్మాయి కళాశాలలో నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాలో 15 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ జె.రమాదేవి తెలిపారు. సుమారు 70 మంది పాల్గొన్నారని, అందులో 15 మంది ఎంపికయ్యారన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీకి చెందిన డీఎస్‌డీవో యువతకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలపై పట్టు ఉంటే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎంపికైన అభ్యర్థులను డైరెక్టర్ చిట్టూరి వెంకటేశ్వరరావు అభినందించారు.

## యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు

మోరంపూడి, న్యూస్‌టుడే: చోదకుల నిర్లక్ష్యం, అధికారుల నిర్లిప్తత కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయినా కొందరిలో మార్పు రావట్లేదు. చాలా మంది వివిధ అవసరాల నిమిత్తం ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. కొంత మంది ఆటో డ్రైవర్లు సైతం ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో పరిమితికి మించి ఎక్కించుకుంటున్నారు. ఒక ఆటోలో డ్రైవర్ సీటు పక్కన, ముందు, వెనుక కలిపి 12 నుంచి 15 మందిని ఎక్కించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో అత్యవసర సమయాల్లో వాహనాన్ని నియంత్రించలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. యూటర్న్ తీసుకోకుండా వ్యతిరేక దిశలో ప్రయాణించడం ప్రధాన సమస్యగా ఉంటోంది.

### ప్రమాదకర కూడళ్లు..

మోరంపూడి కూడలిలో గతంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగేవి. పైవంతెన కట్టిన తర్వాత వీటికి అడ్డుకట్ట పడింది. హుకుంపేట, బొమ్మూరు కూడళ్లు, వేమగిరి జంక్షన్, కొంతమూరు సెంటర్లలో జరుగుతున్నాయి. ఆ ప్రాంతాల్లో ఆటోవాలాలు యూటర్న్ తీసుకోకుండా అపసవ్య దిశలోనే ప్రయాణిస్తున్నారు. ఎక్కువశాతం ఈ కారణంగానే ప్రమాద ఘటనలు జరుగుతున్నాయి. దీనిపై పోలీసులు, అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. తనిఖీలు మాత్రం తూతూమంత్రంగా ఉండటంతో క్షేత్రస్థాయిలో పరిస్థితి మారట్లేదు. వీటికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా ROSARB - రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509, Email: sarrjy@bankofbaroda.com
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
APPENDIX-IV-A (రూల్ 6(2) & 8(6) చూడవలెను)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్), 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటారుకు తనఖా / ఛార్జ్ వుంచి నిర్మిత/భౌతికంగా ఆధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారిచే బకాయి ఉన్న మొత్తమును రాబట్టుకునేందుకు సింబాలిక్ స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" "ఎక్కడ ఎలా ఉన్నదో అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" అనే పద్ధతిపై వేలం వేయుటకు నిర్ణయించినారు. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/ఐకాయి(లు)/రిజర్వుధర/ఇ-వేలం తేదీ & సమయము, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తములు ఈ దిగువ వివరముగా తెలుపబడినది.
ఋణగ్రహీత: మెసర్స్ విజయలక్ష్మి రైస్ మిల్, ప్రొప్రైటర్: చిట్టాల ఓంకార్, ఆర్.ఎస్.నెం.91/2, శివాలయం రోడ్డు ఎదురుగా, కూనవరం గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపి-533234. హామీదారు: శ్రీ చిట్టాల రామకృష్ణ, తండ్రి: సూర్యారావు, డోర్ నెం.7-302, గణేష్ దేవాలయం దగ్గర, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపి-533287. హామీదారు: శ్రీమతి చిట్టాల విజయలక్ష్మి, భర్త: సూర్యారావు, డోర్ నెం.7-302, గణేష్ దేవాలయం దగ్గర, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపి-533287. హామీదారు: శ్రీ చిట్టాల శ్రీహరి, తండ్రి: సూర్యారావు, డోర్ నెం.7-302, గణేష్ దేవాలయం దగ్గర, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపి-533287. హామీదారు: శ్రీమతి మాగిన శ్రీదేవి పద్మావతి, భర్త: మాగిన పేర్రాజు, డోర్ నెం.7-28/ఎ, గల్లా వారి వీధి, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఏపి-533287.
బ్యాంకుకు రావలసిన మొత్తము బకాయి: రూ.46,41,570.98 (అక్షరాలా నలభై ఆరు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల డెబ్బై రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.31.12.2022 నుండి వర్తించిన వడ్డీ + లీగల్/ఇతర బ్యాంక్ చార్జీలు.
స్థిరాస్తుల వివరములు
ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, కోరుకొండ సబ్ రిజిస్ట్రార్, కూనవరం గ్రామ పంచాయితీ, కూనవరం గ్రామం, సమీప డోర్ నెం.1-209, ఆర్.ఎస్.నెం.91/2ఎ నందు డాక్యుమెంట్ నెం.2471/2012, తేది 21.05.2012 గల రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ప్రకారము చిట్టాల ఓంకార్, తండ్రి: శ్రీ చిట్టాల సూర్యారావు గారి పేరు మీద ఉన్న 484 చ.గ.ల విస్తీర్ణం గల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నేదునూరి వెంకట వసంత రావు గారికి చెందిన మిగిలిన భూమి - 68 లింకులు, దక్షిణం: మాదచరపు సూకయ్య గారి భూమి - 147 లింకులు, పడమర: 14 అ. వెడల్పు గల దారి - 68 లింకులు, ఉత్తరం: నేదునూరి వీర వెంకట సత్యవతి గారి భూమి - 147 లింకులు.
రిజర్వుధర: రూ.23,40,000/-, ధరావత్తు: రూ.2,34,000/-, బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఆస్తి నెం.2: తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, ప్రస్తుతం సీతానగరం సబ్ రిజిస్ట్రార్, ప్రస్తుత రఘుదేవపురం గ్రామ పంచాయితీ, రఘుదేవపురం గ్రామం, ఆర్.ఎస్.నెం.50/1ఐ లో ఆంజనేయస్వామి గుడి వీధిలో ఉన్న ఆర్‌సిసి రూఫ్, గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ గల నివాస భవనం, దీని డోర్ నెం.7-213 మరియు అసెస్మెంట్ నెం.1536 కింద ఉన్న 242 చ.గ. లేదా 202.34 చ.మీ. విస్తీర్ణం గల స్థలం, మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.1432090035001478 మరియు 1432090035003285. డాక్యుమెంట్ నెం.6406/1993, తేది 04.08.1993 గల రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ప్రకారం ఈ ఆస్తి శ్రీ చిట్టాల సూర్యారావు గారి పేరు మీద ఉంది. దయచేసి చట్టబద్ధమైన వారసులు: 1) చిట్టాల విజయలక్ష్మి, 2) చిట్టాల శ్రీహరి, 3) చిట్టాల రామకృష్ణ, 4) మాగిన శ్రీదేవి పద్మావతి మరియు 5) చిట్టాల ఓంకార్. ఇంటికి సరిహద్దులు: తూర్పు: వేగి రామారావు తదితరుల స్థలం - 40-06 అ., దక్షిణం: ప్రభుత్వ రోడ్డు - 25-0 అ., పడమర: ప్రధాన రోడ్డు - 60-0 అ., ఉత్తరం: చంద్ర కృష్ణారావు గారి స్థలం - 62-6 అ.
రిజర్వుధర: రూ.23,08,500/-, ధరావత్తు: రూ.2,31,000/-, బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేది సమయం: 04-06-2026, మ॥గం॥ 02.00 ల నుండి సా॥గం॥ 06.00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 03-06-2026, ఉ॥గం॥ 11.00 ల నుండి మ॥గం॥ 3.00 ల వరకు
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank.in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు ఆధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 7569961199, నందు సంప్రదించవచ్చును.
తేది: 13.05.2026, ప్రదేశము: రాజమండ్రి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

© 2026 Ushodaya Enterprises Pvt. Ltd., All Rights Reserved. | Privacy policy | Terms And Conditions | Powered by : Summit |